


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సోమవారం 19 జనవరి 2026 పేజీలు 8


# జడ్చర్ల మున్సిపల్ పోరుపై సంధిగ్ధం!




**- చైర్మన్ పదవి జనరల్ కు రిజర్వ్**
**- 27 కౌన్సిలర్ స్థానాల రిజర్వేషన్లు పెండింగ్**
**- ఎస్టీలకు 01, ఎస్సీలకు 3, బీసీలకు 9,జనరల్ కు 14 స్థానాలు కేటాయింపు.**
**- ప్రస్తుత పాలకవర్గం పదవీకాలం మరో ఐదు నెలలు.**
**- జడ్చర్ల ఎన్నికలపై ఉత్కంఠ.**

**జడ్చర్ల, సూర్య న్యూస్:** రాష్ట్రంలో మున్సిపల్ ఎన్ని కల పోరు వేడెక్కిస్తుంది. ఇం దులో భాగంగానే మహ బూ బ్ నగర్ జిల్లా జడ్చర్ల మున్సి పల్ ఎన్నికలపై తర్వాత్ర ఆస క్తికరమైన చర్చ జరుగుతుంది. ప్రస్తుత పాలకవర్గం పదవి కాలం మరో ఐదు నెలలు మిగిలి ఉండగానే ఎన్నికలు జరగనున్న అని పలువురు ఆశావహులు చర్చించుకుం టున్నారు. ఈ నేపథ్యంలోనే జడ్చర్ల మున్సిపల్ చైర్మన్ పదవి జనరల్ కు రిజర్వ్ చే స్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం శనివారం ఆదేశాలు జారీ చేసింది. ఇందులో భాగంగానే వార్డులను సైతం కేటగిరీల వారిగా కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అయితే మొత్తం 27 మున్సిపల్ కౌన్సిలర్ స్థానాలను రిజర్వేషన్లను ఖరారు చేయవ లసి ఉంది. ఇదిలా ఉండగా జడ్చర్ల మున్సిపల్ ఎన్నికలు ఐదు నెలలు ముందుగానే జ రుగుతాయని కొందరు, ముం దస్తు ఎన్నికలు జరగబోవు అని మరికొందరు ఆసక్తికర మైన చర్చకు తెరతీస్తున్నా రు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అచ్చంపేట జడ్చర్ల ఎన్నికలు ప్రస్తుత ఎన్నికల నిర్వహణలో మినహాయింపు చేసినట్లు అధికార వర్గాలు పేర్కొంటుండగా వివిధ రాజ కీయ పక్షాల నాయకులు మా త్రం జడ్చర్లకు ఎన్నికలు జరగ నున్నట్లు వాదిస్తున్నారు. దీనిపై అధికారిక ఆదేశాలు స్పష్టత లేకపోగా ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్న అభ్యర్థులు మాత్రం ఇప్పుడిప్పుడే రాజకీయ పావులు కదుపుతున్నారు. ప్రాథమిక అంజనాలతో తమ కు కేటాయింపు జరగగలదన్న ఊహాజ నితమైన లెక్కలకు ప్రాధాన్యత కల్పిస్తూ వార్డుల్లో మౌళిక వసతుల కల్పనకు ప్రజల నిప్పు పొందేందుకులో పాయి గారి పావులు కదుపు తున్నారు. అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్ బిజెపి నాయకులు సైతం ఎన్నికల ప్రకటనపై డేగ కన్నేసి చూస్తున్నారు. దీనిపై మరో రెండు మూడు రోజుల్లో ప్రభుత్వం స్పష్టత ఇవ్వ నున్నట్లు ట్లు సమాచారం.

**ఇప్పుడే చెప్పలేం – కమిషనర్ లక్ష్మారెడ్డి :** జడ్చర్ల మున్సిపల్ ఎన్నికలపై ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి ఆదేశాలు తమకు ఇవ్వలేదని కమిషనర్ లక్ష్మారెడ్డి అన్నారు. ప్రస్తుత పాలకవర్గం పదవి కాలం మరో ఐదు నెలలు మిగిలి ఉందని, ముందస్తు ఎన్నికలు నిర్వహించే నిర్ణయం ప్రభుత్వానిదేనని వివరణ ఇచ్చారు. ఎన్నికలు నిర్వహిస్తారని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని వివరణ ఇచ్చారు.

**షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు – చైర్ పర్సన్ కోనేటి పుష్పలత :** జడ్చర్ల మున్సిపల్ కొత్త పాలకవర్గం ఎన్నికలు ముందస్తుగా కాకుండ, నిర్ణతకాల వ్యవధి ప్రకారమే ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నట్లు జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత అన్నారు. ప్రభుత్వానికి ముందస్తు ఎన్నికలు నిర్వహించె ఆలోచన ఏమిలేదని తమకు ప్రాథమిక సమాచారం ఉందని తెలిపారు. ఏది ఏమైన ప్రభుత్వ నిర్ణయం మేరకు స్పందిస్తామని తెలిపారు.

## నారాయణ పేట జిల్లాను రద్దు చేస్తే అగ్గి రాజేస్తం...

**- పార్టీలకు అతీతంగా జిల్లాను కాపాడుకుందాం**
**- రెండు ఏండ్ల పాలనలో పేట అభివృద్ధి శూన్యం ...**
**- బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లాలో రద్దు చేస్తే పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున ఉద్యమాన్ని రాజే స్తామని బి ఆర్ ఎస్ జిల్లా అద్యక్షులు రజేందర రెడ్డి ఆదివారం విలేఖరుల సమావేశంలో అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కష్టపడి జిల్లాను సాధించు కున్నామని అలాంటి జిల్లాలు రద్దు చేస్తామంటే సహించే ప్రసక్తి లేదని ఆయన మండిపడ్డారు 2019లో ఏర్పాటు అయినటు వంటి నారాయణపేట జిల్లా నేటికీ 8 ఏండ్లు అవుతుందని ఉమ్మడి మహబూబ్ గర్ జిల్లాలో ఉన్న ఈ ప్రాంతం నుండి ఎన్నో ఉద్యమాలు చేసి పేట జిల్లాను సాధించుకున్నమన్నారు పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేట జిల్లాను రద్దు చేయడం సభాబు కాదని ఆయన అన్నారుఅభివృద్ధి చెందిన నారాయణపేట జిల్లాను రద్దు చేయడం ఎంతవరకు సమంజసం అని మండిపడ్డారు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ మధ్యకాలంలో అసెంబ్లీలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి 33 జిల్లాలు అశాస్ట్రియా పద్ధతులు ఏర్పాటు చేయడం జరిగిందని అలాంటి జిల్లాలను 17 జిల్లాలుగా మార్చి మిగిలిన 12 జిల్లాలు రద్దుచేసి ఆలోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఆయన అన్నారు రాబోయే బడ్జెట్ సెషన్స్ లో జిల్లాలకు సంబంధించి రిపోర్టు అడిగే అవకాశాలు ఉన్నాయని నారాయణపేట జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు పాలమూరు బహిరంగ సభలో మా పార్టీ కార్య నిర్వాహ అధ్యక్షుడు కేటీఆర్ మాట్లాడిన తర్వాత జిల్లాల రద్దు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గిందని ఆయన అన్నారు నారాయణపేట జిల్లాకు ఎస్పీ కార్యాలయం జిల్లా కోర్టు టెండర్లు అయినప్పటికీ వాటిని రద్దు చేస్తూ నేటికీ కొత్త




టెండర్లు పిలవలేదన్నారు వీటన్నిటిని గమనిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం గద్వాలను వనపర్తి జిల్లా లని రద్దు చేసే ఆలోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు నారాయణపేట పట్టణంలో గత రెండు సంవత్సరాల నుండి ఇక్కడున్న పాలకులు అభివృద్ధి పక్కన పెట్టి కమిషన్ లా, దందాలు , ఇసుక దందాలు,సెటిల్ మెంటు దందాలు చేయడం తప్ప ప్రగతి ఏమి లేదని ఆయన మండిపడ్డారు .నూతనంగా నిర్మిస్తున్నటువంటి కలెక్టర్ కార్యాలయం చుట్టుపక్కల పెద్ద పెద్ద భవననాలు ఏర్పాటు చేసుకున్నారని జిల్లాను రద్దు చేస్తే ఆ కట్టుకున్న భవనలకు విలువ ఏమి ఉండదని ఆయన అన్నారు కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి ఏపూరి రాములు కన్నా జగదీష్ సాగర్ చెన్నారెడ్డి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీలు ఎక్కువగా ఉన్న డివిజన్ ను ఎస్సీ రిజర్వు చేయడం సరికాదు



**- డిసిసి అధ్యక్షులకు వినతిపత్రం అందజేసిన**
**- బీసీ జేపీసీ నాయకులు**

**పాలమూరు సూర్య న్యూస్:** బీసీ ల జనాభా అధికంగా ఉన్న 18 వ డివిజన్ ను ఎస్సీ సామాజిక వర్గానికి రిజర్వు చేయడం సరైనది కాదని బీసీ జెఏసి కార్యదర్శి ప్రభాకర్, వీరేశం, నరేష్ లు అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో న్యూ మోతీనగర్ 18 వ డివిజన్ ను ఎస్సీ రిజర్వేషన్ గా ప్రకటించడాన్ని వ్యతిరేకిస్తూ న్యూ మోతీనగర్ నివాసస్తులు ఆదివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీసీ జెఏసి నాయకులు మాట్లాడుతూ, న్యూ మోతీనగర్ లో మొత్తం 3600 ఓటర్లు ఉండగా అందులో 2600 బీసీ ఓటర్లు ఉన్నారని, ఎస్సీ ఎస్టీ, బుడగ జంగాలు కలిపి 500 లోపే ఉండగా ఎస్సీ జనరల్ కు కేటాయించడం బీసీ ల మోసం చేయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కాంగ్రెస్ పార్టీ నాయకులు పునరాలోచించి బీసీ రిజర్వు డివిజన్ గా ప్రకటించాలని, లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో దినేష్, నగేష్, శేఖర్, మన్యంశీను, యాదగిరి, తదితరులు భారీగా పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
19 జనవరి 2026

## సీఎం కప్ క్రీడలకు ఆరు క్లస్టర్ల ఏర్పాటు ఎంపీడీవో శ్రీపాద



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** ఆత్మకూరు మండల పరిధిలో నిర్వహించే సీఎం కప్ క్రీడలకు ఆరు క్లస్టర్లు ఏర్పాటు చేసినట్లు మండల అభివృద్ధి అధికారి శ్రీపాద తెలిపారు. ఆత్మకూరు గ్రామీణ, మున్సిపాలిటీ ప్రాంతంలో బాలకిష్ట పురం ,గుంటిపల్లి, మూలమల్ల, పిన్నెంచర్ల, ఆరేపల్లి క్లస్టర్ పరిధిలో తూంపల్లి,ఆరేపల్లి ,జూరాల, కతె పల్లి ,రేచింతల, తిప్పడం పల్లి క్లస్టర్ పరిధిలో తిప్పడంపల్లి, దేవరపల్లి ,మేడేపల్లి, మోట్లంపల్లి గ్రామాలు కలిపి ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతి క్లస్టర్ కు ఒక ఫిజికల్ డైరెక్టర్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఆత్మకూరు గ్రామీణ ప్రాంతానికి ఎండి పారుక్, ఆరేపల్లి క్లస్టర్ కు జీ ప్రవీణ్ కుమార్, తిప్పడం పల్లి క్లస్టర్ కు సుగుణమ్మను నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ఈనెల 17 నుండి 22 వరకు ఆరు రోజులపాటు గ్రామాలలో క్రీడలు నిర్వహించాలని, 28 నుండి 31 వరకు మండలం, మున్సిపాలిటీ లెవల్ లో క్రీడలు నిర్వహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతంలో అంతటిక్స్ , కబడీ , ఖో ఖో, వాలీబాల్ ,యోగ , సబ్ జూనియర్ బాల బాలికలకు క్రీడలు నిర్వహించబడునని తెలిపారు.

## నూతన ఎస్ఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు



**పెద్దమందడి సూర్య న్యూస్ :** పెద్దమందడి మండల నూతన ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన జలంధర్ రెడ్డిని స్థానిక పోలీస్ స్టేషన్లో వనపర్తి జిల్లా బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధా బిజెపి సీనియర్ నాయకులు ఈ మహేష్ విట్టల్ రెడ్డి స్వాతి రెడ్డి శివకుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శాంతి భద్రతలకు సహకరించాలని ప్రజల సహకారం ఉన్నంతవరకు మండలంలో ఎలాంటి ఆహ్వానియ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

## నాగులకుంట తండా ఉప సర్పంచ్ ను సన్మానించిన స్నేహితులు



**పెద్దమందడి సూర్య న్యూస్ :** పెద్దమందడి మండల పరిధిలోని గట్ల కానాపురం సంబంధించిన నాగలకుంట తండా గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ మూడవ శంకర్ ను పూర్వ విద్యార్థులు ఆదివారం శాలువాతో ఘనంగా సన్మానించారు 2008 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు తమ స్నేహితుడు గ్రామ ఉపసర్పంచ్ అయినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు గ్రామ ప్రజలకు సేవలు అందించాలని అన్నారు ఉపసర్పంచ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు పూర్వ విద్యార్థులు శేఖర్ రాములు , హేమవర్ధన్ సురేష్ పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**సూర్య మేజర్ న్యూస్ :** చిన్నంబావి మండలం చెల్లెపాడు (వెంకటాం పల్లి) గ్రామానికి చెందిన కోటకొండ పురేందర్ అయ్యవారి పల్లి ప్రభుత్వ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 2002- 2003 లో పదో తరగతి చదివాడు.ఇటీవల అనారోగ్యంతో అతను మరణించాడు. విషయం తెలుసుకున్న తోటి విద్యార్థులు ఆదివారం ఆయన చిత్రపటానికి నివాళులర్పించి సేకరించిన మొత్తం నగదును గ్రామ సర్పంచ్ కోటకొండ పెద్ద నరసింహ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎస్.లోకేష్, సురేష్, కురుమయ్య, స్వాములు, చక్రవర్తి, రాముడు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పాలాభిషేకం



**దామరగిద్ద సూర్య న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేయడం జరిగింది. అనంతరం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి పులిహోర పంపిణీ చేశారు.ఇట్టి కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా టిడిపి పార్లమెంట్ మాజీ ఉపాధ్యక్షుడు రాములు యాదవ్ మండల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లి రిజర్వాయర్‌పై నీతిమాలిన రాజకీయాలు చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ

**- అధికారం ఉన్న నాడు జీవోలు ఇచ్చి, నేడు ధర్నాల పేరుతో డ్రామాలా?**

**- భూ నిర్వాసితులకు ఎకరాకు రూ.20 లక్షలకు పైగా పరిహారం ఇస్తాం**





**రేవల్లి(ఏదుల) సూర్య న్యూస్ :** ఉమ్మడి మండల పరిధిలో ఉన్న గొల్లపల్లి-చీర్కపల్లి బాలన్సింగ్ రిజర్వాయర్ ప్రాజెక్ట్ నిర్మాణం విషయంలో బిఆర్ఎస్ నాయకులు నీతిమాలిన రాజకీయాలకు తెరలేపారని కాంగ్రెస్ శ్రేణులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం గొల్లపల్లి, చీర్కపల్లి గ్రామస్తుల, సర్పంచ్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఉమ్మడి మండలాల ఇన్‌చార్జ్ సత్యశీలా రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ద్వంద్వ నీతిని ఎండగట్టారు.అధికారంలో ఉన్న ?నాడు కమిషన్ల కోసం జి ఓ ఇచ్చి, నేడు వారు కపట ప్రేమతో కుట్రలు చేస్తున్నారన్నారు. ?2016లోనే అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం గొల్లపల్లి,చీర్కపల్లి ప్రాజెక్టుతో పాటు మరో 20 రిజర్వాయర్ల ఏర్పాటుకు జీవో నెం. 941 జారీ చేసిన విషయాన్ని సత్యశీలా రెడ్డి గుర్తు చేశారు. 2018లో సర్వేలు, మ్యాపింగ్ పూర్తి చేసి, భూములు కోల్పోయే రైతులకు ఎకరానికి కేవలం రూ. 5.50లక్షల పరిహారం ఇస్తామని అప్పట్లో నమ్మబలికారని ఆరోపించారు. నాడు వారే స్వయంగా మంజూరు చేసిన ప్రాజెక్టును, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.1100 కోట్లతో నిర్మించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇస్తే, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓర్వలేక అమాయక రైతులతో ధర్నాలు చేయించడం సిగ్గుచేటని మండిపడ్డారు. ?కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని కొనియాడారు. బిఆర్ఎస్ హయాంలో ప్రకటించిన దానికంటే మూడు రెట్లు అధికంగా, కొడంగల్ తరహాలో ఎకరాకు రూ. 20 లక్షల కంటే ఎక్కువే నష్టపరిహారం ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గంలోని 42,663 ఎకరాలకు సాగునీరు అందుతుందని, వనపర్తికి ఇది వరప్రదాయినిగా మారుతుందని స్పష్టం చేశారు. ?లక్షల కోట్లు ఖర్చు చేసి కాళేశ్వరాన్ని పూర్తి చేసిన బిఆర్ఎస్ నేతలు, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును ఎందుకు నిర్లక్ష్యం చేశారని ప్రశ్నించారు. వేల కోట్ల కమిషన్ల కోసం ప్రాజెక్టులను వాడుకున్నారే తప్ప, వనపర్తికి చుక్క నీరు కూడా తీసుకురాలేదని విమర్శించారు.ఈ ప్రాజెక్టు పరిసర రైతులు సుముఖంగా ఒప్పుకుంటేనే ఇక్కడ రిజర్వాయర్ నిర్మాణం జరుగుతుందని, బలవంతంగా ప్రభుత్వం ఇక్కడ ప్రాజెక్టు నిర్మాణం చేయధాన్నారు. గొల్లపల్లి,చీర్కపల్లి రిజర్వాయర్ వల్ల గ్రామాలకు ఎలాంటి ముప్పు లేదని నిపుణులు తేల్చి చెప్పినప్పటికీ, రాజకీయ లబ్ధి కోసమే విపక్షాలు గగ్గోలు పెడుతున్నాయని దుయ్యబట్టారు.? మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తో చర్చకు సిద్ధామని, ఆయనను ఇక్కడికి వచ్చి ఈ ప్రాజెక్టు మంజూరు కమిషన్ల కోసమా? లేక రైతుల కోసమా? అని సమాధానం చెప్పాలని సత్యశీలా రెడ్డి సవాల్ విసిరారు.కానీ ఎవరు ఎన్ని కుట్రలు చేసినా, బెదిరింపులకు దిగినా రిజర్వాయర్ నిర్మాణం జరిగి తీరుతుందని, రైతుల కల సాకారం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రేవల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాడాల పర్వతాలు, రేవల్లి,ఏదుల మండలాల్లోని పలు గ్రామాల సర్పంచ్‌లు,ఉప సర్పంచ్ లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# దగడపల్లి గ్రామంలో RO వాటర్

**- ప్లాంట్,నుప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**- జూపల్లి కృష్ణారావు తనయుడు జూపల్లి అరుణ్**



**సూర్య మేజర్ న్యూస్ :** చిన్నంబావి మండలం దగడపల్లి సర్పంచ్ గా ఓడిపోయిన ఉరికి ఇచ్చిన మాట మీద నిలబడ్డ కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు చింతల వెంకటేష్ తాజాగా జరిగిన సర్పంచ్ ఎన్నికల సందర్భంగా దగడపల్లి గ్రామం లోనీ ప్రజలు ఉరిలో తాగునీటి సమస్య గురించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గా పోటీ చేసిన చింతల వెంకటేష్ దృష్టికి తీసుకురావడం జరిగింది అప్పుడు అయన గెలిచిన, ఓడిపోయిన, కచ్చితంగా బోర్ వేయించి వాటర్ ప్లాంట్ పెట్టిస్తా అని మాట ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాటకోసం ఆ ఎన్నికలలో ఓడిపోయిన, 5 లక్షల రూపాయలు ఖర్చుపెట్టిస్వంతగా ఒక బోర్ వేయించి ఒక షెడ్డు నిర్మించి =ా వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఇట్టి ప్లాంట్ కోసం స్థలాన్నీ గుణగంటి హనుమంతు దానంగా ఇవ్వడం జరిగింది ఈరోజు ఆ వాటర్ ప్లాంట్ ను కాంగ్రెస్ పార్టీ కొల్లాపూర్ రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ జూపల్లి కృష్ణారావు,తనయుడు జూపల్లిఅరుణ్ ప్రారంభించారు. ఈసందర్భంగా చింతల వెంకటేష్ ను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులను, అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కళ్యాణ్ రావు, సత్యనారాయణ, బాలకృష్ణ, సర్పంచ్ ఓడి ఆంజనేయులు, మరియు యువ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో దేవుడు..



**కోస్గి సూర్య న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో దేవుడని తెలుగుదేశం పార్టీ నాయకులు సామల వెంకట్ ప్రసాద్ అన్నారు.ఆదివారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కోస్గి శివాజీ చౌరస్తాలో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆరాధ్య దైవం అని అన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ఎన్టీఆర్ కు దక్కిందన్నారు.ఎన్టీఆర్ చేసిన సేవలు మారువలేవని ఆయన సేవలను గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు కుమ్మరి అంజిలయ్య, అచ్యుత రెడ్డి,అమృత్ రెడ్డి, శ్యాసం జనార్దన్, నర్సింహారెడ్డి, పోలేపల్లి వెంకటయ్య, వెంకట్, బస్వరాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం చేసిన సర్పంచ్ సింగిరెడ్డి సురేందర్ రెడ్డి





**రేవల్లి సూర్య న్యూస్ :** మండల పరిధిలోని గౌరీదేవిపల్లి గ్రామ నూతన సర్పంచ్ సింగిరెడ్డి సురేందర్ రెడ్డి గ్రామంలో శనివారం మరణించిన ఇరు కుటుంబ లకు గ్రామ పెద్దగా తన వంతు ఆర్థిక సాయం అందజేశారు. గ్రామానికి చెందిన కొరుపాల అండాలమ్మ,గంగారం బొందయ్య ఇద్దరు అకాల మరణం చెందరు,ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ సురేందర్ రెడ్డి వెంటనే స్పందించి, తన మంచి మనసు తో బాధలో ఉన్న ఇరు కుటుంబ ల సభ్యులను పరామర్శించి,తన వంతు ఆర్థిక సాయం కింద మృతుల కుటుంబ సభ్యులకు మృతుల అంతఃక్రియాలా కోసం 5000 రూపాయలు అందజేయడం జరిగింది. ఆయన తో పాటు గ్రామ డిప్యూటీ సర్పంచ్ ఈర్ల వెంకటయ్య,తిరుపతయ్య, మాధవ్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి అమావాస్యకు అన్నదానం



కోయిలకొండ సూర్య న్యూస్: ఆదివారం అమావాస్య వచ్చిందంటే శ్రీరామ పాదాన్ని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు ఘనంగా అన్నదానం ఏర్పాటు చేస్తున్నామని ముస్లిం సోదరుడు సిరాజ్ ద్దీన్ తెలిపారు. ఆదివారం అమావాస్య సందర్భంగా శ్రీరాముల వారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు సిరాజ్ ద్దీన్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే సోదరుడు ఎస్. రవీందర్ రెడ్డి , బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య, మాజీ జెడ్పిటిసి విజయ భాస్కర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో, టిఆర్ఎస్ పార్టీ నాయకులు మోదీపురం రవి, శ్రీనివాసరెడ్డి ,మల్లయ్య యాదవ్, నాజిమ్ ,గణేష్, భరత్,కే రాజు కురుమయ్య ,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## తల సేమియా బాధిత చిన్నారులకు రక్తదాన శిబిరం



**పాలమూరు సూర్య న్యూస్:** తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు మెట్రో అప్డేట్ ఆధ్వర్యంలో ఆదివారం అల్మాస్ ఫంక్షన్ హాల్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదాన శిబిరంలో తెలంగాణ ఆల్ మే వా రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. రక్తదానం ఎం డీ మజీద్ కి ధ్రువీకరణ పత్రాన్ని ఆజాద్ పత్రికా ఎడిటర్ అబు ఐమల్, తెలంగాణ ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫారుక్ హుస్సేన్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని ముస్లిం యువత పెద్ద ఎత్తున రక్తదానం చేయడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఆల్ మే వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వహీద్ షాఖాద్రి, కోశాధికారి ఎండి రషీద్, మహబూబ్నగర్ రంగారెడ్డి జిల్లా ల అధ్యక్షులు అబ్దుల్ ఖలీల్,హబీబ్, అబ్దుల్ రెహ్మాన్, ముంతాజ్ అలీ పాల్గొన్నారు.

## తల్లీ,కుమారుడు అదృశ్యం



**నవాబుపేట్ సూర్య న్యూస్:** తల్లీ,కుమారుడు అదృశ్యమైన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది.ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం నవాబుపేట గ్రామానికి చెందిన సారంగి అశోక్ కుమార్(48)కు హైదరాబాదుకు చెందిన లక్ష్మితో గత 26సంవత్సరాల క్రితం వివాహం జరిగింది.వీరికి ఇద్దరు మగ సంతానం కలరు.కాగా ఈనెల 16వ,తేదీన భార్యాభర్తలిద్దరూ కల్లు త్రాగటానికి కల్లు దుకాణానికి వెళ్లి కల్లు తాగారు.కల్లు త్రాగిన లక్ష్మి ఇంటికి వెళుతున్నానని అశోక్ కుమార్ తో చెప్పి కల్లు దుకాణం నుండి వెళ్లిపోయింది.కాగా కొంత సమయానికి ఇల్లు చేరుకున్న అశోక్ కుమార్ కు భార్య లక్ష్మి చిన్న కుమారుడు భీమేష్(6)ఇంట్లో కనిపించపోయేసరికి ఆందోళనకు గురైన అశోక్ ఇంటి చుట్టుపక్కల తెలిసిన వారిని,బంధువులను అడిగిన భార్యా కుమారుల ఆచూకీ లభించనందున ఆదివారం అశోక్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండలంలోని కొత్తకుంట తాండకు చెందిన సక్రి బాయి ఆదివారం తెల్లవారుజామున హఠాత్తుగా మృతి చెందడం జరిగింది.విషయం తెలుసుకున్న తాండ సర్పంచ్ సంగీత అంగూర్ నాయక్ సక్రి బాయి మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ సక్రి బాయి అంతిమ సంస్కారానికి రూ.5వేలను ఆర్థిక సహాయంగా కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు విస్లావత్ మంగేష్ నాయక్,వెంకట్ నాయక్,చంద్రుడు,రాజా,పెంట్యా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు..





**వెల్దండ సూర్య న్యూస్.** కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి. జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని. ఇంద్ర గాంధీ విగ్రహం వద్ద స్థానిక సర్పంచ్ యాదమ్మ వెంకటయ్య గౌడ్. ఆధ్వర్యంలో. ఏర్పాటుచేసిన. కేకును ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు అనంతరం యన్నం హాస్పిటల్ .ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు అనంతరం అభిమానులు కార్యకర్తలు ఆయనను శాలువలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు. మోతిలాల్ నాయక్. నాయకులు. భూపతి రెడ్డి. సంజీవ్ యాదవ్. రామకృష్ణ. జంగయ్య యాదవ్. పర్వత్ రెడ్డి. హమీద్. రాజు యాదవ్. శంకర్ నాయక్. క్రిస్టల్. పుల్లయ్య. పురుషోత్తమా చారి. భరత్ గౌడ్. నరసింహ. శ్రీను గౌడ్. వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# క్రీడలు మానసిక ఉల్లాసానికి ఆవశ్యకం

**- సర్పంచ్ ముడావత్ శివ నాయక్**

**కోడేరు, సూర్య న్యూస్:** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ప్రశాంతతను కలిగిస్తాయని నార్య నాయక్ తండ సర్పంచ్ ముడావత్ శివ నాయక్ అన్నారు. ఆదివారం మండలం పరిధిలోని నార్య నాయక్ తండ లో సంక్రాంతి పండగ పురస్కరించుకుని ఆదివారం ఫైనల్ పోటీలో గెలుపొందిన క్రికెట్ జట్టులకు మొదటి బహుమతి నార్య నాయక్ తాండ బంజారా టీమ్, రెండొవ బహుమతి ఎన్ ఎన్ టి టీమ్, మూడోవ బహుమతి పెంట్లవెల్లి టీమ్ లకు బహుమతులు, షీల్డ్ లు అందజేసి అభినం దించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముడావత్ శివ నాయక్ మాట్లాడుతూ గ్రామాలలో యువత చెడు వ్యసనాలకు, అసాంఘీక కార్యకలాపాలకు పాలుపడకుండా జీవితములో ఉన్నత శిఖరాలకు చేరేందుకు లక్ష్యంతో ముందుకు సాగితే బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసంతో పాటు మంచి సహచరులను అందిస్తుందని వివరించారు. అనంతరం క్రీడాకారులు



సర్పంచ్ ముడావత్ శివ నాయక్ ను శాలువా ల తో సన్మానించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బిందు పీరియ, వార్డు మెంబర్లు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

# టిడిపి ఆధ్వర్యంలోఅన్నదాన శిబిరం



**పాలమూరు సూర్య న్యూస్:** దివంగత నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం మహబూబ్నగర్ పట్టణంలోని పంచముఖిన్ ఆంజనేయస్వామి దేవాలయం ప్రాంగణంలో టిడిపి నాయకులు అన్న దాన శిబిరం నిర్వహించారు. ముందుగా క్లాక్ టవర్ సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మహబూబ్నగర్ తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి ఆర్ బాలప్ప మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల లోపలనే భారత దేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా తెలుగుదేశం పార్టీ అధికారంలో తీసుకువచ్చిన ఘనత ఎన్టీఆర్ దే నని, తెలుగు ప్రజలకు




ఆరాధ్య దైవమైన ఎన్టీఆర్ పేదలకు కూడు గుడ్డ నినాదంతో రెండు రూపాయల కిలో బియ్యం, పేదలకు ఇల్లు, మహిళలకు 50 శాతం రిజర్వేషన్ పథకాలతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పథంలో నడిపించారని గుర్తు చేశారని ఎన్టీఆర్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పొన్నగంటి శంకర్ మాల్యాద్రి, యాకూబ్ సాబ్ చెన్నయ్య, గోపి,వెంకటేష్,రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు.

**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి పట్టణం, వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో హాజరై పాలమూరు చౌరస్తాలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు, ముందుగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం పాలమూరు చౌరస్తా నుండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేకు గజమాలవేసి శాలువా పూల బొకేలతో ఘనంగా సత్కరించే జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి అందరికీ పంచిపెట్టారు, అదేవిధంగా వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. శాలువా పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం రైతులకు మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభించారు, అడుగడుగునా



ఎమ్మెల్యేకు ప్రజలు నీరాజనం తెలిపారు, మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, ఉన్నత పదవులు పొందాలని ఆకాశించారు, ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్, టీపీసీసీ అధికార ప్రతినిధి ఠాకూర్ బాలాజీసింగ్, నాయకులు ఆనంద్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, సంజీవ్ యాదవ్, శాన్వాస్ ఖాన్, మల్లేపల్లి జగన్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, రమ కాంత్ రెడ్డి, సంతు యాదవ్, రవీందర్, ఎజాస్, లింగారెడ్డి, పాండురంగారెడ్డి, బొమ్మ ఆంజనేయులు, చిన్న, శేఖర్, మసూద్, మక్బూల్, ఆరిఫ్, పర్వతాలు, సురేందర్ రెడ్డి, అనిల్ గౌడ్, జంగయ్య, భాస్కర్, వెంకటేష్, సురేష్ తదితరులు ఉన్నారు

## క్రీడాకారులకు టీ షర్టు పంపిణీ

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** ప్రమీల ఫౌండేషన్ ఆధ్వర్యంలో అప్పిరెడ్డిపల్లి ప్రీమియర్ లీగ్ (ఎపి ఎల్ ) సందర్భంగా వివేకనంద మిత్ర మండలి టీం సభ్యులకు ఫౌండేషన్ ట్రెజరర్ (కోశాధికారి) శ్రీనివాస్ గారి సహకారంతో టీ షర్టు పంపిణీ చేయడం జరిగింది. ఈ



కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రమీల ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ కోరం మహేష్ రెడ్డి గారు హాజరై క్రీడాకారులకు టీ షర్టు పంపిణీ చేయడం జరిగింది. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని కూడా అందిస్తాయని తెలుపుతూ ప్రమీల ఫౌండేషన్ నాలుగు అంశాలను పునాదిగా చేసుకొని నిర్మితమైందని తెలపడం జరిగింది. విద్య, క్రీడలు, మహిళా సాధికారత, పర్యావరణం ఈ అంశాల పట్ల ఈ ఫౌండేషన్ ఎల్లవేళలా పనిచేస్తుందని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సత్య పాల్, రమేష్,సాయిలు, ఆంజనేయులు, వెంకటేష్ , నరసింహారెడ్డి, రాంరెడ్డి మరియు ఇతర ఫౌండేషన్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## తారకరామారావు 30వ వర్ధంతి - టీడీపీ నేతల ఘన నివాళులు

**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా నారాయణపేట లోని పార్టీ కార్యకర్తలు అభిమానులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,ఆ తరువాత గవర్నమెంట్ హాస్పటల్లో అనారోగ్యంతో ఉన్న పేదలకు పండ్లు, బ్రెడ్లు పంచడం జరిగింది.. తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు ఓం ప్రకాష్ ముదిరాజ్,



నారాయణపేట నియోజకవర్గం మాజీ అహడక్ కమిటీ సభ్యుడు రాఘవరావు చౌదరి మాట్లాడుతూ ఎన్టీఆర్ చేసిన సేవలు, తెలుగుజాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు, ఢిల్లీ గడ్డను బద్దలు కొట్టిన అపర చాణిక్యుడు అలాంటి మహనీయుడు స్థాపించిన పార్టీలో ఉండటం చాలా గర్వకారణంగా ఉంది అని తెలియజేస్తూ.. రాబోయే రోజులలో తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైవం తీసుకొస్తామని, తెలుగుదేశం పార్టీ అంటేనే పేద,బడుగు, బలహీన వర్గాల ప్రజలకు మరియు ఆడపడుచులకు అండగా నిలబడే పార్టీ అని మరి అలాంటి పార్టీకి తెలంగాణ ప్రజలకు కూడా మరొకసారి అవకాశం కల్పించాలని మనస్పూర్తిగా మా నారాయణపేట నియోజకవర్గం ప్రజలకు, మరియు రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ఈ యొక్క కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ యాదవ్, బీమన్నా, పెంటప్ప యాదవ్, మరియు నాయకులు బొజ్జప్ప గౌడ్, వీరన్న,వీరన్న, ఉద్దినారాయణ, గోపి తదితరులు పాల్గొనడం జరిగింది.

## మోడల్ ప్రవేశ పరీక్షలకు దరఖాస్తుల ఆహ్వానం

**కోడేరు, సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో ఆరవ తరగతి మరియు ఏడు, ఎనిమిది, తొమ్మిది, పది తరగతులకు గాను ప్రవేశాలు పొందుటకై ప్రవేశ పరీక్ష ఫీజు నోటిఫికేషన్ వెలువడిందని మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ కె. రాఘవేందర్ తెలిపారు. ఇట్టి దరఖాస్తులకు గాను ఈనెల 28 నుంచి వచ్చే నెల ఫిబ్రవరి 28 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.



ఆరవ తరగతిలో 100 సీట్లు ఖాళీ ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇట్టి ప్రవేశ పరీక్ష ఫీజు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యు ఎస్ వారికి 125 రూపాయలు మరియు ఓసీలకు 200 రూపాయలు అని ఆయన తెలిపారు. అలాగే ఇట్టి తరగతులకు ఏప్రిల్ 19న ఎగ్జామ్ ఉంటుందని ఆయన అన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**గోపాలపేట సూర్య :** మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి ఉపాధ్యక్షులు కొండరాజు టి వెంకటేష్ బాలస్వామి వెంకటయ్య రాజేశ్వర్గౌడ్ వెంకటస్వామి రాజు బాలరాజు వెంకటేష్ పాల్గొన్నారు.



# కృత యుగంలో మత్స్యపురం.

- కలియుగంలో గంగాపురం
- శ్రీ లక్ష్మీ చెన్నకేశవ బ్రహ్మోత్సవాలు
- నేటి నుండి షురూ..
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

**జడ్చర్ల రూరల్, సూర్య న్యూస్ :** జడ్చర్ల మండలం గంగాపూర్ చెన్నకేశవ స్వామి జాతరోత్సవాలకు ఏర్పాట్లు తుది దశకు చేరుకు న్నవి. నేటి నుండి ఈ నెల 27 వరకు జరుగనున్నాయి.ఈ బ్రహ్మోత్సవాలకు అనేక ప్రాంతాల నుండి భక్తు లు భారీ ఎత్తున తరలిరావడం ప్రత్యేకతను చాటుతుంది.



**ఇదిగో ఆలయ చరిత్ర :** కృత యుగంలో మత్స్యపురం, త్రేతాయుగంలో దురిత కోలాహాలం,ధ్వాపర యుగంలో మాయా పురం,కలియుగంలో గంగాపురం గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయం ఉమ్మ డి పాలమూరు జిల్లాలోని అనేక ప్రాంతాల భక్తల సంధడితో కిటకిటలాడుతుంది.ఇందులో బా గంగానే ప్రతి శనివారం ఆలయంలో ప్రృతేక ధర్శన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆలయ ధర్మ కర్తల మండలీ, భక్తుల సహకారంతో ప్రసిద్ధ దేవాలయంగా గుర్తింపు పొందింది.ప్రతి ఏడాది జన వరి, ఫిబ్రవరి మాసాల్లో ప్రత్యేకించి ఉత్సవాలు (బ్రహ్మో త్సవాలు) జరగడం ఆకర్షణగా మా రింది.




**చెన్నయ్యకు 24 నామాలు :** శ్రీ రామన్నాయణుడు...కేశవ,నారాయణ, మాధవ వంటి 24 నామాలతో ప్రకటితమవుతూ, నా మ పరంపరలో రూప సంవిధానంలో అత్యంత విషిష్టమైనది 'కేవవ' నామం. స్వామి స్తుతులలో కేశవ నామం పరమ వైభవాన్ని కలిగి ఉన్నదని, అగ్నిపురాణం తెలియజేస్తుంది. కేశవ నామంతో ముడిపడిఉన్న అత్యంత ప్రాచీనమైన ఆలయం మహాబూబ్నగర్ జిల్లా గంగాపురంలో నెలకొని ఉండడం గర్వకారణమని స్థానికులు సంతోషం వ్యక్త పరుస్తున్నారు.

**ఉట్టిపడే శిల్పకళ :** జడ్చర్ల మండలం గంగాపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయం, నాటి శిల్పుల కళా నైపుణ్యానికి నిధర్శనంగా ఉంది.ఆలయం 10వ శతాబ్దంలో నిర్మించినట్లు ఆనవాళ్లున్నాయి. కో ణార్క్ సూర్యదేవాలయం, గంగాపూర్ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయం ఒకే విధంగా నిర్మించా రని ప్రతితి. ఆలయం చతుర ప్రాకారంలో నిర్మితమై ఉండడం ఇందుకు నిధర్శనమని పూర్వికు లు చెప్పుకుంటున్నారు. తురుష్కుల దాడిలో ఆలయ సింహాబాగం శిథిలమైన నేటికి ఆనాటి శి ల్పుల కళానైపుణ్యానికి ధర్పణంగా ఆలయం నిలుస్తుందని చెప్పవచ్చు. ప్రధానంగా ఆలయంలో శిల్పులు



శిలలపై చైపిన ప్రతిభ పాటవాలు గమినించవచ్చు.ఆలయ ప్రాకారాల చుట్టు చిన్న చిన్న ఏనుగులు వాటిపై ఉన్న విగ్రహాలు భక్తులను కట్టిపడేస్తున్నాయి. ఆలయ గర్భధ్వారం ఇరువైపుల ఉన్న ధ్వారపాలకులు,అక్కడ చెక్కిన శిల్పాలు నేటికి సజీవంగ ఉన్నాయి.

**కోనేరు ప్రత్యేకత :** ఆలయ ప్రాంగాణంలో నిర్మించిన కోనేరు పలు ప్రత్యేకతలను నిలుపుకుంది. చతుర్ధ ప్రాకారంలో మెట్లు నిర్మించడం వల్ల ఎటూ చూసిన కోనేరు ఒకేలా కనిపించడం విశేషం.ఇటువంటి కోనేరు చుట్టుపక్కల ఎక్కడ కూడ లేకపోవడం ఆలయానికి వచ్చే భక్తులకు ఆసక్తిని కలిగిస్తుంది.



**ఇవిగో శాసనాలు :** గంగాపురం శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ నిర్మాణం తెలియజేసే విధంగా అనేక శాసనాలు లభించినట్లు పూర్వికులు తమతో అన్నట్లు స్థానికులు కొందరు చెప్పుకుంటున్నారు.గ్రామ సమీ పంలో ఓ బావి వద్ద 10వ శతాబ్దం నాటి త్రిభువన మల్లు, ఆరవ విక్రమాదిత్యుని 3వ రాజ్య సంవ త్సరంలో 23 కన్నడ ఫంక్తులతో కన్నడ భాషలో ఉన్న శాసనం లభించిందని అంటున్నా రు. సక ల ప్రదేశకుని భట్టారక శాసనం,సెట్టికుల ప్రభుతుల శాసనం, భీమరసు గంగదేవుల శాసనం,వె బర్మ మహేశ్వర దండ నాయక శాసనం,జగదేకమల్లుని 18వ రాజ్య శాసనం, మూడవ సోమశ్వే రని శాసనం,సపధర మారయ నాయకుని పంక సముద్ర శాసనాలతో పాటు అనేకం ఆల యం,పరిసరాల్లో లభ్యమయ్యాయని చరిత్ర పుటలు స్పష్టం చేస్తున్నాయి.

**నేటి నుండి బ్రహ్మోత్సవాలు :** గంగాపురం లక్ష్మీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల19 నుండి ప్రారంభమైనప్పటికి, ప్ర ధాన ఘట్టాలు ఈనెల 24 నుండి 27 వరకు నాల్గు రోజుల పాటు జరుగనున్నవి. ఇందులో బా గంగానే 24న చిన్న రథం, 25న పెద్ద రథం (రథసప్తమి), 26న శకటోత్సవం( బండ్లు తిరుగుట) 27న చక్రతీర్థం ఉంటుందని ఆలయ కార్యనిర్వహాక అధికారి దీప్తిరెడ్డి తెలిపారు.

## ధూప దీప నైవేద్య పథకం పై దుష్పచారం మానుకోవాలి

**- జిల్లా అధ్యక్ష కార్యదర్శులు**

**పాలమూరు సూర్య న్యూస్:** దూప దీప నైవేద్య పథకం, అర్చక సంఘం పై పలువురు చేస్తున్న దుష్ప్రచారం మానుకోవాలని ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జి.రవి కుమార్, జిల్లా సంఘం అధ్యక్షులు జంగం మహేష్, ప్రధాన కార్యదర్శి కుమారస్వామి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. కొందరు అర్చకులు పెద్ద మనుషులుగా ప్రచారం చేసుకుంటూ, వారి ఉద్యోగ ధర్మాన్ని విస్మరిస్తూ పెత్తనం చేయాలనుకుంటున్నారని పేర్కొన్నారు. వారి పబ్బం గడుపుకోవడం కోసం ధూప దీప నైవేద్య పథకం పై దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు. ధూప దీప నైవేద్య అర్చక సంఘం పై, అధ్యక్ష కార్యవర్గం పై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. తెలంగాణ ప్రజల క్షేమం కొరకు ధూప దీప నైవేద్య అర్చకుల సహకారంతో ప్రతి ఏడాది సంఘం ద్వారా యజ్ఞ ,యాగాది, క్రతువులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కరోనా సమయంలో కూడా తెలంగాణ ప్రజాక్షేమం కోరి ప్రభుత్వానికి అండగా నిలబడడానికి సీఎం సహాయనిధికి హితోధికంగా సహాయం చేసిన పెద్ద మనస్సు ధూప దీప నైవేద్య అర్చకులదని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో దేవాలయ వ్యవస్త ను కాపాడటం కోసం నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించిందని నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ డి డి ఎన్ అర్చకులకు ఉద్యోగ భద్రత , వేతన పెంపుదల చేస్తుందనే విశ్వాసం ఉందన్నారు. డిడిఎన్ అర్చకులు ప్రభుత్వానికి అనుకూలంగా సమాజంలో మంచిని పెంపొందించేందుకు కృషి చేస్తున్నదని తెలిపారు .తెలంగాణ ప్రభుత్వం, సమాజం డిడియన్ అర్చకులకు సహకారంగా ఉండి గ్రామీణ ప్రాంతాల్లో అర్చక వ్యవస్థను కాపాడాలని వారు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మండల ఇన్చార్జులు వాసుదేవశర్మ, రాధాకాంత్, మల్లికార్జున్, బసన్న, రవిశంకర్ వెంకటాచారి, అనంత ఆచారి, కోటిలింగం, రాధాకృష్ణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం చేసిన సర్పంచ్ సింగిరెడ్డి సురేందర్ రెడ్డి

**రేవల్లి సూర్య న్యూస్ :** మండల పరిధిలోని గౌరీదేవిపల్లి గ్రామ నూతన సర్పంచ్ సింగిరెడ్డి సురేందర్ రెడ్డి గ్రామంలో శనివారం మరణించిన ఇరు కుటుంబ లకు గ్రామ పెద్దగా తన వంతు ఆర్థిక సాయం అందజేశారు. గ్రామానికి చెందిన కొరుపాల అండాలమ్మ,గంగారం బొందయ్య ఇద్దరు అకాల మరణం చెందరు,ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ సురేందర్ రెడ్డి వెంటనే





స్పందించి, తన మంచి మనసు తో బాధలో ఉన్న ఇరు కుటుంబ ల సభ్యులను పరామర్శించి,తన వంతు ఆర్థిక సాయం కింద మృతుల కుటుంబ సభ్యులకు మృతుల అంతఃక్రియాలా కోసం 5000 రూపాయలు అందజేయడం జరిగింది. ఆయన తో పాటు గ్రామ డిప్యూటీ సర్పంచ్ ఈర్ల వెంకటయ్య,తిరుపతయ్య, మాధవ్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసిన బిజెపి నాయకులు



**కోయిలకొండ సూర్య న్యూస్:** శ్రీరామ కొండ క్షేత్రం పైన వెలిసిన స్వయంభు శ్రీరామ పాదం దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు బిజెపి నాయకులు అన్నదాన కార్యక్రమము ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఏటా ఆదివారం అమావాస్య వచ్చిందంటే వచ్చిన భక్తులకు బిజెపి పార్టీ నారాయణపేట మాజీ జిల్లా అధ్యక్షులు రతంగు పాండు రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, బిజెపి పార్టీ జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు గోవింద నాయక్, గురు శేఖర్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, వేణు, నరేందర్, హర్ష గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## నెట్ బాల్ పోటీలో పాలమూరు రెండవస్థానం



**మహబూబ్ నగర్ క్రీడలు సూర్య న్యూస్ :** ఎస్ జి ఎఫ్ అండర్ 14 నెట్ బాల్ రాష్ట్రస్థాయి టోర్నమెంట్ ఖమ్మం జిల్లా లోఈ నెల 16 నుండి 19 వరకు జరిగిన నెట్ బాల్ టోర్నమెంట్లో రాష్ట్రస్థాయిలో రెండవ బహుమతి మహబూబ్నగర్ జిల్లా బాలురు జట్టు విజయం సాధించిందని జిల్లా ఎస్జి ఎఫ్ సెక్రటరీ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ జట్టుకు కోచ్ మేనేజర్లుగా ఉస్మాన్ భద్ర నాయక్ వ్యవహరించారు.

## మున్సిపల్ ఎన్నికల్లో ఆదరించండి
## మాజీ వార్డ్ మెంబర్ గడ్డమీద శ్రీనివాసులు గాయత్రి



**ఆత్మకూరు/ సూర్య న్యూస్:** ఆత్మకూరు మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా రిజర్వేషన్ల ప్రకారం ఆరో వార్డు నుండి బరిలోకి నిలుస్తున్నట్లు మాజీ వార్డ్ మెంబర్ గడ్డమీద గడ్డమీద శ్రీనివాసులు గాయత్రి తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా వార్డులో చేసిన మంచి పనులు మరియు ప్రజాసేవనే మీ గెలుపుకు నాంది పలకాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజల అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా పనిచేస్తామని వారు తెలిపారు. త్వరలో జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆదరించి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## మునిసిపల్ బిజెపి అభ్యర్థి ఎంపిక



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలో రెండో వార్డు ఎస్టీ జనరల్ కు రిజర్వ్ కావడంతో బిజెపి నాయకులు ఆదివారం పార్టీ అభ్యర్థిగా రామును నిర్ణయించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజల వద్ద ప్రచారం చేసి గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సూరి ,ఆనంద్ , ఆంజనేయులు,రేచింతల శ్రీనివాస్, దండు రవి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మాజీ ఎమ్మెల్యే రాక..!
### బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్



ఆత్మకూరు /సూర్య న్యూస్: ఆత్మకూరు పట్టణానికి నేడు సోమవారం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి వస్తున్నట్లు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవికుమార్ యాదవ్ తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మధ్యాహ్నం 12:30 కు తన స్వహగృహంలో భార్గవి నగరనందు, పట్టణ కార్యకర్తల సమావేశం ఉంటుందని ఆయన తెలిపారు .ఈ సమావేశానికి పట్టణ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, టిఆర్ఎస్ పార్టీ యువజన సంఘం నాయకులు, వార్డు అధ్యక్షులు ,అందరూ పాల్గొనాలని కోరారు.

# గజగజా వణికిస్తున్న చలి

**- పెరిగిన చలి తీవ్రతతో ఇబ్బందుల్లో ప్రజలు**
**- చలి తీవ్రత తట్టుకోలేక చలిమంటలను ఆశ్రయిస్తున్న వైనం**



**లింగాల, సూర్య న్యూస్:** చలి తీవ్రత అమాంతం పెరగడంతో మండలంలోని ప్రజలు చలికి గజగజా వణికిపోతున్నారు. నల్లమల అటవీ సమీపప్రాంతమైన లింగాల మండలంలోని చెంచు పెంటలు, తాండలు, గుడాలలో చల్లని గాలులతో పగటివేళల్లో సైతం జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. చలి తీవ్రత కారణంగా ఉదయం పనులకు వెళ్లే వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మార్నింగ్ వాకింగ్ చేసే వారు కూడ వాకింగ్కు వెళ్లేందుకు జంకుతున్నారు. చలి కారణంగా వణుకుతున్నారు. అంతే కాకుండా వివిధ పనుల నిమిత్తం బయటకు వచ్చే వారు స్వెట్టర్లు, మంకి టోపీలు లేకుండా బయటకు రాని పరిస్థితి ఉంది. గ్రామాల్లో వ్యవసాయ పనుల నిమిత్తం చేల వద్దకు వెళ్లే రైతులు, కూలీలు కొంతమంది చలి కారణంగా తమ పనులను వాయిదా వేసుకుంటున్న ఘటనలు కూడా వెలుగులోకి వస్తున్నాయి. అంతేకాకుండా వారం రోజుల నుంచి ఉదయం పూట మంచు సైతం పెద్ద ఎత్తున కురుస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో చలిమంటలు వేసుకొని చలికాగుతున్నారు. ఇటీవల ఎన్నడూ లేనివిధంగా పగటి ఉష్ణోగ్రతలు పడిపోతుండటంతో చలి తీవ్రత వల్ల ఉదయం 8గంటల వరకు ఇళ్లలో నుంచి బయటకు రావడం లేదు. అలాగే సాయంత్రం 6గంటల నుంచే చలి ప్రభావం పూర్తిస్థాయి లో వుండటంతో ప్రజలు రాత్రి వేళ తొందరగా ఇళ్లకు చేరుతున్నారు. మండలంలోని నల్లమల అడవులలోని ఏజెన్సీ ప్రాంతాల్లో చలి తీవ్రత పెరగడంతో చిన్నారులు, వృద్ధులు అల్లాడి పోతున్నారు. ఈ నేపథ్యంలో కొందరు తమ ఇళ్ల వద్ద చలిమంట కాగుతూ ఉపశమనం పొందుతున్నారు. చలికి తట్టుకోలేక ఎండలో కూర్చుంటున్నారు. చలి వల్ల చాలామంది జలుబు, దగ్గు, జ్వరాల భారిన కూడా పడి ఆసుపత్రుల్లో చేరుతున్నారు.



ముఖ్యంగా గత వారం రోజుల నుంచి చలి తన పంజాను విసురుతోంది. ఫలితంగా మైదాన ప్రాంత వాసులతోపాటు చెంచు పెంటలు, తండాలలో మహిళలు, చిన్నారులు, వృద్ధులు ఉదయం సమయంలో బయటకు రావడం లేదు. శ్వాసకోశ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారు అనారోగ్య సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

# జిల్లా కేంద్రంలో కార్మికుల ర్యాలీని జయప్రదం చేయండి

**- సిఐటియు జిల్లా అధ్యక్షులు గోవింద్ రాజ్...**




**మక్తల్ సూర్య న్యూస్ :** జిల్లా కేంద్రంలో జరిగే కార్మికుల ర్యాలీని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు గోవిందరాజు అన్నారు. బిజెపి ప్రభుత్వం కార్మిక కర్షక రైతు వ్యవసాయ కూలీల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నేడు జరగబోయే నారాయణపేట జిల్లా కేంద్రంలో ర్యాలీ, ప్రదర్శనలో. ఔట్సోర్సింగ్ కార్మికులు, అంగన్వాడి, ఆశ, మిడ్ డే మీల్స్ వర్కర్స్, గ్రామపంచాయతీ వర్కర్స్, మున్సిపల్ వర్కర్స్, వివో ఏలు, ఆర్పీలు, ఆటో కార్మికులు, అమాలీలు, భవనిర్మాణ కార్మికులు, ప్లంబర్స్, జాతీయ గ్రామీణ ఉపాధి కూలీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు. తదితరులు జిల్లా కేంద్రంలో మోడీ ప్రభుత్వ విధాలను వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని. గోవింద్ రాజ్ అన్నారు. పదకొండు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాయడమే కాక రాష్ట్రాల హక్కులను హరిస్తూ చట్టాలను చేసింది ప్రజా సంక్షం ఇస్తూనే కార్పొరేట్ సంస్థలకు 16 లక్షల కోట్ల రాయితీ ని ఇచ్చింది. అంతేకాకుండా 29 కార్మిక చట్టాలు ఉంటే వాటిని నాలుగు లేబర్ కోడులుగా తీసుకురావడం జరిగింది. కనీస వేతనాలు అడగకుండా, సంఘం పెట్టుకునే హక్కు లేకుండా, తెలంగాణ పిఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత చట్టబద్ధ సౌకర్యాలు కల్పించకుండా మోదీ ప్రభుత్వానికి నిదర్శనం ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక హక్కులను కాలరాస్తూ 8 గంటల నుండి 12 గంటల వరకు పని పెంచడం ఎంతవరకు సమంజసమని ఈ సందర్భంగా తెలియజేశారు. అంతేగాకుండా 2025 లో వామపక్ష ల పోరాటాల ఫలితంగా జాతీయ ఉపాధి హామీ గ్యారెంటీ చట్టాన్ని తీసుకురావడం జరిగింది కానీ ఇప్పుడు ఈ పనిలో దళితులు మైనార్టీలు బీసీలు , మధ్యతరగతి కుటుంబాలు పనిచేస్తున్నాయి పని లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుంటే ఇవాళ కేంద్రం రాష్ట్రాల పైన రుద్దడం కోసం తీవ్ర ప్రయత్నం చేస్తా ఉంది ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం తక్షణమే దాని ఉపశమించుకోవాలని నూతన విద్యుత్ సవరణ చట్టం తీసుకురావడం జరిగింది. దాన్ని కూడా రద్దు చేసుకోవాలని ఈ నాలుగు చట్టాలను తక్షణమే రద్దు చేసుకోవాలని సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో జరిగే 19 ర్యాలీలో ప్రదర్శనలో అధిక సంఖ్యలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు గోవిందరాజ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అశోక్ రైతు సంఘం మండల నాయకులు ప్రహ్లోద్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు పథకాలు తీసుకు వచ్చిన వ్యక్తి ఎన్టీఆర్

**ఆత్మకూరు /సూర్య న్యూస్:** పేదలకు ప్రభుత్వ పథకాలు అందాలనే ఉద్దేశంతో అనేక పథకాలు తీసుకువచ్చిన వ్యక్తి నందమూరి తారక రామారావు అని ఆయన అభిమానులు పేర్కొన్నారు. ఆదివారం ఎన్టీఆర్ 30వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ ఫ్యాన్స్ ,అభిమానులు మరియు ఎం తిరుపతయ్య గౌడ్, శ్రీనివాసరావు, మేస్త్రి వెంకటన్న, ఎం లక్ష్మణ్ గౌడ్, తుంపల్లి రాములు ,ఎం నాగేందర్ గౌడ్ ,చిన్న హనుమంతు, కావలి కురుమూర్తి ,కరేన్న ,వడ్డే శీను ,వడ్డే నరసింహులు, జి రవీందర్ రెడ్డి, కొండాపురం కురుమూర్తి ,సురేందర్, తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యేను కలిసిన సర్పంచ్ సురేష్



**కోడేరు, సూర్య న్యూస్:** మండల పరిధిలోని తీగలపల్లి గ్రామానికి చెందిన నూతన సర్పంచ్ దేవరపాగ సురేష్ ఆదివారం కొల్లాపూర్ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే బీర హర్షవర్ధన్ రెడ్డిని మరియు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దు రెడ్డి రఘువర్ధన్ రెడ్డిని మరియు మండల అధ్యక్షుడు సూర్య రాజశేఖర్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. సింగోటం లక్ష్మీనరసింహస్వామి తేరు సందర్భంగా సింగోటం గ్రామ సర్పంచ్ ఆదిరాల యాదన్న గౌడ్ నివాసంలో ఆయన వారిని కలిశారు. ఈ సందర్భంగా వారు సర్పంచ్ దేవరపాగ సురేష్ ను బిఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన సందర్భంగా శాలువాతో సన్మానం చేసి శు భాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని గ్రామ పాలనలో మంచి అభివృద్ధి కనబరచాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో తీగలపల్లి మాజీ సర్పంచ్ శివారెడ్డి, తీగలపల్లి గ్రామ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి తీగలపల్లి గ్రామ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## చారకొండలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### 2003-4 పదవ తరగతి పూర్వ విద్యార్థులు



**చారకొండ,సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2003-4 పదవ తరగతి బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం మండల కేంద్రం లోని ఓ ఫంక్షన్ హాలులో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించి 21 ఏళ్ల తరువాత కలుసుకున్నారు. ఈసందర్భంగా వారు సందడి చేసి తమ కష్ట సుఖాలతో పాటు చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని వారు అన్నారు. ఎవరికి ఎలాంటి కష్టం వచ్చిన అందరం కలిసి కట్టుగా ఉంటామని వారు తెలిపారు. కార్యక్రమంలో దేరం లక్ష్మణశర్మ, రంజిత్, కర్నాటి రాజు, పగడాల నరసింహ, శివాజి, ఆంజనేయులు, పగిళ్ల జంగయ్య, గుండె యాదగిరి, గోవర్ధన్ గౌడ్, కేశముని నాని, అనిత, హైమావతి, భాగ్య, శోభరాణి తదితరులు పాల్గొన్నారు.

## చారకొండ లో దోమల నివారణకు మందు పిచికారి

### వారానికి రెండుసార్లు దోమల మందు పిచికారిని చేయడం జరుగుతుంది

### - చారకొండ సర్పంచ్ గుండె విజేందర్ గౌడ్



**చారకొండ, సూర్య న్యూస్:** మండల కేంద్రంలో దోమల బెడద ఎక్కువగా ఉండడంతో వాటి నివారణకు సర్పంచ్ గుండె విజేందర్ గౌడ్ మందును పిచికారి చేయిం చారు. పంచాయతీ కార్మికులు ఆదివారం మండల కేంద్రంలోని వీధుల గుండా బైక్ పై దోమల నివారణకు మందును పిచికారి చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ గుండె విజేం దర్ గౌడ్ మాట్లాడుతూ దోమల బెడద ఎక్కువగా ఉండడంతో వారానికి రెండు సార్లు దోమల మందును పిచికారి చేయడం జరుగుతందని అన్నారు. ఖాళీ స్థలాల్లో నీటి నిల్వలను ఉండకుండా చూసుకోవాలని అన్నారు. వ్యక్తిగతపరిశుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. దోమల మందును పిచికారి చేయించడంతో గ్రామస్థులు సర్పంచ్ గుండె విజేందర్ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీ 2026 డైరీ క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం



**మక్తల్ సూర్య న్యూస్ :** పట్టణ కేంద్రంలోని మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి వారి నివాసంలో భారత రాష్ట్ర సమితి,పార్టీ డైరీ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను మాజీ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లకు సన్మాన సభ.

**- రెండున్నర సంవత్సరాలు అయినా అభివృద్ధి లేదు**
**- అధికారంలోకి రాగానే జ్యుడీషియల్ కమిషన్ ద్వారా ఎంక్వయిరీ చేయిస్తా**
**-నారాయణపేట జిల్లా ను రద్దు చేస్తారు**
**- బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే : ఎస్. రాజేందర్ రెడ్డి**



**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండల పరిధిలోని క్యాతన్ పల్లి వీరభద్రేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మాన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి నారాయణపేట జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు ఎస్ రాజేందర్ రెడ్డి హాజరై ప్రసంగించారు. ఎన్నో వ్యయా ప్రయాసాలతో మీ స్వయంకృషి, బలంతో గ్రామ పార్టీ ఆధ్వర్యంలో కష్టపడి మీరు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచారు. కొంతమంది ఓడిపోయారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజం గెలిచినప్పుడు పొంగిపోయేది లేదు ఓడిపోతే కృంగిపోయేది లేదు అని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. గెలిస్తే ప్రజలకు సేవ చేస్తాము. ఓడితే ప్రతిపక్షంలో ఉండి ప్రజల తరపున అధికార పక్షాన్ని నిలదీయడమే మన పని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి బిఆర్ఎస్ పార్టీకి కంపారిజన్ చేయవద్దు అంటూ మనము పేగులు కట్టుకొని నోరు కట్టుకొని కష్టపడి ప్రజల కోసం, రైతుల కోసం, విద్యార్థుల కోసం, కొట్లాడి తెలంగాణను తెచ్చుకున్న పార్టీ మనది. 24 గంటల కరెంటు ఇచ్చి, ప్రతి గ్రామ పంచాయతీకి రోడ్లు వేయడం జరిగిందన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేయడం లేదు ,మాయ మాటలు చెప్పి గెలిచి రెండున్నర సంవత్సరాలు అవుతున్న ఎక్కడ కూడా డెవలప్మెంట్ అనేది జరగలేదన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు 24 గంటల కరెంటు ఉచితంగా ఇచ్చి గ్రామ పంచాయతీలకు ట్రాక్టర్లు, పల్లె ప్రకృతి వనాలు ద్వారా ఎంతో అభివృద్ధి జరిగింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన తర్వాత ట్రాక్టర్లకు పోయడానికి డీజిల్ కూడా లేదు. ఒకసారి మోసపోతే మోసం చేసిన వాడిది తప్పు కానీ రెండవసారి మోసపోతే మోసపోయిన వాడిదే తప్పు కాబట్టి తస్మాత్ జాగ్రత్త అని కార్యకర్తలకు హితోపదేశం చేశారు. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో చాలా అవకతవకలు జరుగుతున్నాయి అని అందుకు సంబంధించి ఆర్టిఐ ద్వారా రిపోర్ట్ తీసుకువచ్చి, ఎకరా పోతే మూడెకరాలు పోయిందని, దొంగ పాస్ బుక్కుల ద్వారా నష్టపరిహారం తీసుకొని డబ్బులు సొమ్ము చేసుకుంటున్నారని నా దృష్టికి వచ్చింది అది నిజమని తెలిస్తే ప్రజలు ఆశీర్వదిస్తే ఖచ్చితంగా మళ్ళీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే అప్పుడు జ్యుడీషియల్ కమిషన్ ద్వారా ఎంక్వయిరీ చేసి ప్రతి ఇంటికి పంపించే బాధ్యత నాది అని హెచ్చరించారు. వీరభద్ర స్వామి గుడిలో ఉండి చెబుతున్న నేను అబద్ధం చెప్పాల్సిన అవసరం లేదు రాసి పెట్టుకోండి నారాయణపేట జిల్లాను ఎత్తివేయడం జరుగుతుందని ఎంతమంది ఎంపీలు ఉన్నారో అన్ని జిల్లాలు ఏర్పాటు చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. ఎప్పుడు ఎన్నికలు పెట్టిన ఎంపీటీసీ జెడ్పీటీసీ బిఆర్ఎస్ పార్టీ నుంచి బీఫామ్ ఇవ్వడం జరుగుతుంది అని పార్టీ గుర్తు ఉంటుంది కచ్చితంగా ఎంపిటిసి జెడ్పిటిసి లను గెలిపించుకునే బాధ్యత మీపై ఉంది మండల ఎంపీపీ సీటును కైవసం చేసుకోవాలని పార్టీ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమానికి నారాయణపేట జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్ రాజేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు సుభాష్,మండల పార్టీ నాయకులు, నూతన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లు, మాజీ సర్పంచులు,మాజీ ఉపసర్పంచ్ లు, మాజీ వార్డ్ మెంబర్లు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పర్యటన

**నాగర్ కర్నూల్,సూర్య న్యూస్:** ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, తో వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, రూ.20 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీలలో సోమవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ సోమవారం నాగర్ కర్నూల్ జిల్లాలో పర్యటించనున్నరని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి సోమవారం ఉదయం 9.00 గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరి ఉదయం 11.30 గంటలకు నాగర్కర్నూలు చేరుకుంటారని తెలిపారు. ఈ సందర్భంగా నాగర్కర్నూలు పట్టణంలోని యెండబెట్ల వద్ద కేసరి సముద్రం హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి,ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి, నాగర్కర్నూలు పట్టణంలో వివిధ అభివృద్ధి పనులకు (రూ.20 కోట్ల విలువైన)శంకుస్థాపనలు ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, తో కలిసి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపినారు. మధ్యాహ్నం 1.30 గంటలకు నాగర్కర్నూలు నుండి రోడ్డు మార్గంలో హైదరాబాద్కు తిరుగు ప్రయాణం చేసి సాయంత్రం 4.00 గంటలకు అక్కడికి చేరుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పర్యటన సందర్భంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు, భద్రతా చర్యలు, ప్రోటోకాల్ అమలు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ బాదావత్ సంతోష్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## సంస్కృతికి వారదులు మహిళలు - మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



**కోడేరు, సూర్యన్యూస్ :** సంస్కృతి సంప్రదాయాలకు మహిళలే వారధులని కొల్లాపూర్ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నర్సాయిపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన క్రికెట్,మరియు ముగ్గుల ,ట్రాక్టర్ రివర్స్ పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రదానం చేయడానికి మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇక్కడ వేసిన ప్రతి ముగ్గులలో మన సంస్కృతి సంప్రదాయాలు ,సంక్రాంతి విశిష్టత ను ప్రతిబింబించేలా మరియు అన్ని మతాలు కలిసి భారత సంస్కృతిని ప్రతిబింబిస్తూ వేసిన ముగ్గులు చాలా అద్భుతంగా ఉన్నాయి అని అన్నారు. ఆకాశంలో చుక్కలను నేలమీదకు దించి, సమాజంలో అందరూ కలిసి ఉండాలన్న సందేశాన్ని ఇస్తూ చుక్కలన్నీ కలిపి ముగ్గు వేసి, హరివిల్లును నేలకు దించి ముగ్గులో అందమైన రంగులేసిన తీరు ఎంతగానో ఆకట్టుకున్నాయి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ ఎండి ఖాజా బేగం అన్వర్,మాజీ సర్పంచ్ సత్యం యాదవ్ ,సింగల్ విండో మాజీ వైస్ చైర్మన్ జంబుల బుచ్చారెడ్డి, ఎజ్జు అంజి ,వార్డ్ మెంబర్స్, మాజీ వార్డ్ మెంబర్స్ ,సింగల్ విండో మాజీ డైరెక్టర్స్, ప్రజాప్రతినిధులు ,యువకులు ,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు దగ్ధమైన ఘటనలో లి నష్టపోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం



**వంగూరు సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు దగ్ధమైనష్టపోయిన బాధిత కుటుంబానికి ఆదివారం గ్రామ సర్పంచ్ తో పాటు నాయకులు కలిసి ఆర్థిక సహాయాన్ని అందించారు. అగ్ని ప్రమాదంలో నగదు తో పాటు ఇంటి సామాగ్రి పూర్తిగా దగ్ధం కావడంతో నిరుపేద కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడడం జరిగింది. ఇట్టి ఘటన పట్ల స్పందించిన గ్రామ సర్పంచ్ పురుగుల యాదయ్య తో పాటు వార్డు సభ్యులు నాయకులు కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ అవసరాల నిమిత్తం 12 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విపత్తు సమయంలో బాధితులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరికి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. భవిష్యత్తులో బాధిత కుటుంబానికి అవసరమైన సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భాస్కర్ బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు గణేష్ రావు కాంగ్రెస్ నాయకులు యాదగిరిరావు వార్డు సభ్యులు మల్లేష్ శివకుమార్ తో పాటు రఫీ సత్తయ్య చంద్రయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసికోల్లాసం..



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 18):** క్రీడలతోనే మానసికోల్లాసం, శారీరక దృఢత్వం పెంపొందిస్తుందని ఎస్ఐ రమేష్ కుమార్ అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన క్రికెట్ ముగింపు కార్యక్రమంలో పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్క క్రీడాకారుడు గెలుపు ఓటములను సహజంగా తీసుకోవాలన్నారు. క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలిగి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాంబండ ఆలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, స్థానిక సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

## జాకీర్, చోటు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 2 విజేత బొంపల్లి టైగర్ టీం



**దోమ, మేజర్ న్యూస్ (జనవరి 18):** జాకీర్, చోటు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 2 బొంపల్లి లో 8 రోజులపాటు కొనసాగడం జరిగింది. దోమ ఎస్సై వసంత్ జాదవ్ టాస్ వేసి ఫైనల్ మ్యాచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలుపు ఓటములు సమానంగా స్వికరించాలని ఆటలు ఆరోగ్యానికి ఎంతగానో దోహద పడుతాయని ఎలాంటి సంఘటనలు జరగకుండా ఆర్గనైజర్స్ చూసుకోవాలని తెలిపారు. ఈ సీజన్లో బొంపల్లి టైగర్ టీం విజేతగా గెలుపొందడం జరిగింది. రన్నర్ గా బొంపల్లి రైసర్ టీం నిలిచారు. ఈ టోర్నమెంట్కు ఆర్గనైజర్స్ గా ముబెర్, సల్మాన్, పహిమోద్దీన్, రియాజ్, ముక్తార్, పరీద్ టోర్నమెంట్ను కొనసాగించారు.

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 30వ వర్ధంతి



**దోమ, మేజర్ న్యూస్ (జనవరి 18):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 30వ వర్ధంతి ఈ సందర్భంగా దోమ మండల పరిధిలోని దొంగ ఎంకేపల్లి గ్రామం లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆదివారం నాడు కమ్మరి కృష్ణ స్వామి చేవెళ్ల పార్లమెంట్ మాజీ ఉపాధ్యక్షుడు ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఆయనతో పాటు టీడీపీ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం:వజ్రెష్ యాదవ్

- సంక్షేమ పథకాలే కాంగ్రెస్ విజయానికి పునాది : మలిపెద్ది సుధీర్ రెడ్డి
- దోపిడీ దారులకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారు
- అన్ని వార్డులు గెలిచేలా కార్యకర్తలు కృషి చేయాలి : హరివర్ధన్ రెడ్డి

**శామిర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 18):** రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని మూడు మున్సిపాలిటీలను గెలిపించి ముఖ్యమంత్రికి కానుకగా అందిస్తామని మేడ్చల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం అలియాబాద్ మున్సిపాలిటీలోని శుభం గార్డెన్‌లో మూడుచింతలపల్లి, అలియాబాద్, ఎల్లంపేట్ మున్సిపాలిటీలకు సంబంధించిన ముఖ్య శ్రేయణులతో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం అలియాబాద్ అధ్యక్షుడు తునికి రమేశ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల వ్యవధిలో ప్రజలకు నేరుగా మేలు చేసే అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఎన్నికల





సమయంలో ఇచ్చిన హామీల మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, ముఖ్యమంత్రి సహాయ నిధి, గృహజ్యోతి పథకం, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ వంటి పథకాలు



విజయవంతంగా అమలవుతున్నాయని తెలిపారు. అలాగే మున్సిపాలిటీల్లో కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, ప్రజలకు నేరుగా ఉపయోగపడే సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ విజయానికి బలమైన పునాదిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసమే పార్టీకి అతిపెద్ద బలమని అన్నారు.

**దోపిడీ దారులను తరిమికొట్టాలి:**


ఇక్కడి ప్రజల ఓట్లతో గద్దెనెక్కి, ప్రజా సంక్షేమాన్ని విస్మరించి ఈ ప్రాంతాన్ని దోచుకున్న దోపిడీ దారుల భరతం పట్టాలని వజ్రెష్ యాదవ్ పిలుపునిచ్చారు. ధనస్వామ్యంతో ఓటర్లను మభ్యపెట్టేందుకు పగటి వేషాలు వేసుకుని ప్రజల్లోకి వచ్చే వారిని ప్రజలు తగిన విధంగా తిప్పికొట్టాలని కోరారు.

**అన్ని వార్డులు గెలవాలి:**

టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, మూడు మున్సిపాలిటీల్లోని ప్రతి వార్డును గెలిచేలా కార్యకర్తలు ఇప్పటి నుంచే సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ప్రధాన లక్ష్యంగా కృషి చేయాలని అన్నారు. మూడు మున్సిపాలిటీల్లో మెజారిటీ వార్డులను కైవసం చేసుకుని చైర్మన్, వైస్‌చైర్మన్ పీఠాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబులకు కానుకగా అందిస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఇప్పటి నుంచే వార్డు అభ్యర్థుల వివరాలను సేకరించి, గెలుపు సాధించే అభ్యర్థులకే పార్టీ తరఫున అవకాశం కల్పిస్తామని తెలిపారు. టికెట్ ఎవరికొచ్చినా పార్టీ శ్రేణులంతా సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యుడు ముజీబుద్దిన్, మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, మేడ్చల్ జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ బీ-బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు గోనె మహేందర్ రెడ్డి, ఎల్లంపేట్ మున్సిపల్ అధ్యక్షుడు విఘ్నేశ్వర రెడ్డి, మూడుచింతలపల్లి అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్‌తో పాటు మూడు మున్సిపాలిటీల మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ మంత్రి,ఎమ్మెల్యే సభితా రెడ్డిని మర్యాదపూర్వకగా కలిసిన సర్పంచ్ కరణం కీర్తి రామకృష్ణ

- సభితారెడ్డి,కార్తీక్ రెడ్డిలతో సన్మానం పొందిన కోలుకుంద సర్పంచ్ కరణం కీర్తి రామకృష్ణ





**మోమిన్‌పేట్,మేజర్ న్యూస్( జనవరి18):** మాజీ హోంశాఖ మంత్రి,బిఆర్ఎస్ పార్టీ శాసనసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని ఆమె నివాసంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి కరణం కీర్తి రామకృష్ణ లు మర్యాదపూర్వకంగా కలిసి ఆమె ఆశీస్సులు పొంది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ హోం మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సభితా రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శిగా కోలుకుంద సర్పంచ్ కరణం కీర్తి రామకృష్ణ ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యావంతురాలు కరణం కీర్తి రామకృష్ణ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శంగా గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. అలాగే రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె కోరారు. మీకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటూ తన సహాయ సహకారాలు ఎల్లవేళలా మీకు ఉంటాయని ఆమె తెలిపారు. అనంతరం రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్టోళ్ల కార్తీక్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



**యాలాల,మేజర్ న్యూస్(జనవరి 18):** మండల పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను అచ్యుతపూర్ గెట్ దగ్గర పక్క సమాచారంతో పోలీసులు పట్టుకున్నారు. ట్రాక్టర్‌ను డ్రైవర్ శ్రీనివాస్ అదుపులోకి తీసుకున్నారు. ఇసుక రవాణాకు అవసరమైన అనుమతులు,పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్‌ను సీజ్ చేసి యాలాల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు యాలాల ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపారు. ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని యాలాల ఎస్ఐ విఠల్ రెడ్డి హెచ్చరించారు.

## ట్రాఫిక్ రూల్స్ బోర్డ్స్ ఏర్పాట్లు చేయాలి



**దోమ, మేజర్ న్యూస్ (జనవరి 18):** గ్రామాల్లోని ప్రధాన కూడళ్ళలో ట్రాఫిక్ రూల్స్ గోడ రాతలు శాశ్వత బోర్డులు ఏర్పాటు చేయాలనీ దోమ మండల సర్పంచు ల సంగం మాజీ అధ్యక్షులు కె.రాజిరెడ్డి పోలీస్ రవాణా శాఖ అందుకరులకు విజ్ఞప్తి చేసారు. ఆదివారం దోమ బస్టాండ్ దగ్గర దోమ పోలీస్ ల ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ-ట్రాఫిక్ రూల్స్ విషయం పై వాహన దారులకు ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పాల్గొన్న మాజీ సర్పంచ్ రాజిరెడ్డి సైతం పలు సూచనలు చేసారు. ప్రమాదాల నివారణకు పోలీస్ డిపార్ట్మెంట్ తీసుకుంటున్న అనేక చర్యల్లో భాగంగా ప్రధాన కూడళ్ళలో గోడ రాతలు బోర్డ్స్ లాంటివి ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ముక్యంగా సెల్ ఫోన్ వాడుతు వాహనాలు నడిపించే వారిపై చలన్లు డ్రైవింగ్ లైసెన్స్కు పాయింట్స్ కాకుండా కఠిన చర్యలు తీసుకు రావాలన్నారు. హెడ్ కానిస్టేబుల్ స్టేబుల్ భీమ్ రెడ్డి, సైతం వాహన దారులకు ప్రమాదాల నివారణకు పలు సూచనలు చేశారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
19 జనవరి 2026

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు..






**వెల్దండ సూర్య న్యూస్ :** కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి. జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని. ఇంద్ర గాంధీ విగ్రహం వద్ద స్థానిక సర్పంచ్ యాదమ్మ వెంకటయ్య గౌడ్. ఆధ్వర్యంలో. ఏర్పాటుచేసిన. కేకును ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు అనంతరం యన్నం హాస్పిటల్ .ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు అనంతరం అభిమానులు కార్యకర్తలు ఆయనను శాలువలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు. మోతిలాల్ నాయక్. నాయకులు. భూపతి రెడ్డి. సంజీవ్ యాదవ్. రామకృష్ణ. జంగయ్య యాదవ్. పర్వత్ రెడ్డి. హమీద్. రాజు యాదవ్. శంకర్ నాయక్. క్రిస్టల్. పుల్లయ్య. పురుషోత్తమా చారి. భరత్ గౌడ్. నరసింహ. శ్రీను గౌడ్. వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం...



**వెల్దండ సూర్య న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సైదులు భార్య శైలజ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది విషయం తెలుసుకున్న బి.ఆర్.ఎస్ మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య కన్యాకుమారి. మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఆయన వెంట. వార్డు సభ్యులు. శేఖర్. ఆనంద్. బిజెపి నాయకులు రామస్వామి బి. ఆర్.ఎస్ నాయకులు. ప్రభాకర్. నిరంజన్. గోపి. గణేష్. అనిల్ కుమార్. మల్లేష్. గోపాల్. శ్రీను. శ్రీకాంత్. తదితరులు ఉన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శ్రీ రామ కొండ క్షేత్రం ..

### అమావాస్య రోజు శ్రీరామ పాదాన్ని దర్శించుకున్న భక్తులు





**కోయిలకొండ సూర్య న్యూస్:** ఆదివారం అమావాస్య వచ్చిందంటే శ్రీరామ పాదాన్ని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులతో మండల కేంద్రం సమీపంలో ఉన్న శ్రీ రామ కొండ క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజాము నుంచి భక్తులు కోనేరులో స్నానమాచరించి శ్రీరామ పాదాన్ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివారం అమావాస్య రోజు శ్రీరామ పాదాన్ని దర్శించుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అదేవిధంగా క్షేత్రం పైన వెలిసిన వివిధవనమూలికలను ఆదివారము అమావాస్య రోజు భక్తులు తమ వెంట తీసుకుని వెళ్తారు. ఇకపోతే ఇక్కడ వెలిసిన వనవ మూలికలకు ప్రత్యేకత ఉందని పలువురు నమ్మకం. భక్తులకు ఇబ్బందులు కలగకుండా గ్రామపంచాయతీ నుంచి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా వచ్చిన భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై తిరుపాజీ భారీ పోలీసు బంధవస్తు ఏర్పాటు చేశారు.

## వచ్చిన భక్తులకుఅన్నదాన ఏర్పాటు చేసిన ఎస్. రవీందర్ రెడ్డి




**కోయిలకొండ సూర్య న్యూస్:** ఆదివారం అమావాస్య రోజు శ్రీరామ పాదాన్ని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు నవోదయ ఆస్పటల్ ఆధ్వర్యంలో నారాయణపేట బి ఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త ఎస్. రవీందర్ రెడ్డి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆదివారం అమావాస్య వచ్చిందంటే మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ప్రతిఏటా వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటుచేయడంజరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య, ఉబ్బిడి తాండ సర్పంచ్ హరి సింగ్ నాయక్ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోదీపురం రవి, శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపిటిసి రాజ్ కుమార్, నాగేష్, అంకిల్ల రవీందర్ రెడ్డి,రాజా వర్ధన్ రెడ్డి, గణేష్, రవి ,ఆంజనేయులు, కురుమయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు మున్సిపాలిటీ పరిశీలన

### మొదటి వార్డు (ఖానాపురం) ఓటర్లు 1,267









**ఆత్మకూరు /సూర్య న్యూస్:** ఆత్మకూరు మున్సిపాలిటీలో త్వరలో జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల దృశ్య వార్డుల పరిశీలన కొనసాగింది. ఆత్మకూరు మున్సిపాలిటీలో మొత్తం పది వార్డులు కలవు. వాటిలో మొదటి వార్డు, ఖానాపురం గ్రామం, పట్టణ సమీపంలోని ఖానపురాన్ని మున్సిపల్ ఏర్పాటు సందర్భంగా 2011 ఆగస్టు 3న ఆత్మకూరు మున్సిపాలిటీలో విలీనం కావడం జరిగింది. ఖానాపురం గ్రామం గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీలో విలీనం కావడం జరిగింది.

**ముఖ్యమైన సమస్యలు:** ఒకటో వార్డులో సీసీ రోడ్లు, బీసీ కాలనీ ,పాత ఎస్సీ కాలనీ ,మరియు గ్రామంలోని ప్రధాన రహదారి నుండి ప్రభుత్వ పాఠశాలకు గల రోడ్డును ,సీసీ రోడ్డు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది .పాత ఎస్సీ కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేసి మురుగు నీరు క్రిందికి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కాలనీవాసులు తెలిపారు. త్రాగునీటి సరఫరా లో లీకేజీలు ఎక్కువగా ఉన్నట్లు మరమ్మత్తులు నిర్వహించవలసిన అవసరం ఉంది ,అదేవిధంగా విద్యుత్ నిరంతరంగా ప్రజలకు అందించేందుకు నూతన ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయవలసి ఉంది.

**ప్రధాన డిమాండ్లు :** మున్సిపాలిటీలో పాత గ్రామపంచాయతీని వార్డు అధికార్యాలయంగా ఆధునికరించి, వార్డు అధికారి కార్యాలయం గా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు .అదేవిధంగా పట్టణ సమీపంలో కొద్ది దూరంలో ఉన్నందున గ్రామంలో ,నూతన బస్తీ దవాఖాన ఏర్పాటు చేయాలని, గ్రామానికి ఆత్మకూరు అమరచింత ప్రధాన రహదారుల గల బస్సు షెల్టర్ ఆధునికరించాలని కోరుచున్నారు.

**"ఇటీవల నిధులు మంజూరు" :** ఆత్మకూరు మున్సిపాలిటీ ఒకటో వార్డుకు ఇటీవల రాష్ట్ర పశుసంవర్ధక క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఒక కోటి 50 లక్షల రూపాయలకు శంకుస్థాపన చేయడం జరిగిందని త్వరలోనే పనులు చేపడతాము. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 11 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణం కొనసాగుతున్నాయి. అధికార పార్టీకి ప్రజలు సహకరించాలని కోరారు. బి రవీందర్, కాంగ్రెస్ పార్టీ సహాయ కార్యదర్శి.


రవీందర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి

**"అభివృద్ధికి నా వంతు కృషి చేశాను"**
అభివృద్ధికి నా వంతు కృషి చేశానని మాజీ వార్డు కౌన్సిలర్ చెన్నయ్య తెలిపారు. దాదాపు 90 లక్షల రూపాయల విలువగల పనులు సిసి రోడ్లు డ్రైనేజీలు వదలకు పనులు చేయించడం జరిగింది. బి చెన్నయ్య, మాజీ కౌన్సిలర్.

## టాటా ముంబై మారథాన్ లో పాల్గొన్న డీ సీ ఆర్ బీడీ ఎస్పీ మహేష్




**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** జనవరి 18 ఆదివారం ఉదయం ముంబైలో జరిగిన టాటా ముంబై మారథాన్-2026లో నారాయణపేట జిల్లా డిసిఆర్బి డీఎస్పీ మహేష్ పాల్గొని అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. టాటా ముంబై (42.197) కిలోమీటర్ల లాంగ్ మారథాన్ రన్లో పాల్గొన్న ఆయన 5 గంటల 21 నిమిషాలు 30 సెకండ్లు అనే బెస్ట్ టైమింగ్‌తో మారథాన్‌ను విజయవంతంగా పూర్తి చేసి మెడల్ సాధించారు. ఈ ప్రతిష్టాత్మక మారథాన్‌లో ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి సుమారు 200 మంది అంతర్జాతీయ అథ్లెట్లు పాల్గొనగా, భారతదేశం నుంచి లక్ష మందికి పైగా రన్నర్లు పాల్గొన్నారు. అంతటి పోటీతత్వం మధ్య డీఎస్పీ మహేష్ మెడల్ సాధించడం విశేషంగా నిలిచింది. డీఎస్పీ మహేష్ పోలీస్ విధులతో పాటు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, పట్టుదలతో క్రీడల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరచడం యువతకు, పోలీస్ సిబ్బందికి స్ఫూర్తిదాయకమని ఎస్పీ డాక్టర్ వినీత్ పేర్కొన్నారు. ఇంతకుముందు కూడా ఆయన ఎన్ ఏం డీ సి హైదరాబాద్, వరంగల్ 21 కిలోమీటర్ల రన్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచి మంచి గుర్తింపు పొందారు. నిరంతర సాధనతో క్రీడల్లో ముందుకు సాగుతూ జిల్లాకు మంచి పేరు తీసుకువస్తున్నారని ఎస్పీ అభినందించారు. డీఎస్పీ మహేష్ సాధించిన ఈ ఘనవిజయం నారాయణపేట జిల్లా పోలీస్ శాఖకు గర్వకారణమని, జిల్లా అధికారులు, పోలీస్ సిబ్బంది, క్రీడాభిమానులు ఆయనను హృదయపూర్వకంగా అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో మరింత విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం...

### పోచమ్మ గడ్డ తండా సర్పంచ్ జాటావత్ కుమార్ నాయక్...



**బాలానగర్ సూర్య :** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని పోచమ్మ గడ్డ తండా సర్పంచ్ జాటావత్ కుమార్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని పోచమ్మ గడ్డ తండాలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహించిన పోచల గడ్డ తండా ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో విజేతగా నిలిచిన ఇంద్ర నాయక్ తండ జట్టుకు మొదటి బహుమతి రన్నరప్ గా నిలిచిన బాణావత్ తండా కు రెండవ బహుమతి సర్పంచ్ కుమార్ నాయక్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుమార్ నాయక్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శరీర దారుడ్యాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయన్నారు క్రీడలలో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలనీ క్రీడాకారులను సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్,
కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్,
కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా :
ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757